# శ్రీనామ్‌దేవ్ మహారాజ్ జీవిత చరిత్ర



చరణ్ జనమంచి



# శ్రీ నామ్‌దేవ్ మహారాజ్ జీవిత చరిత్ర


రచన

చరణ్ జనమంచి

# నామ్‌దేవ్ మహారాజ్ జీవిత చరిత్ర


| | | |
|---|---|---|
| రచన | : | **చరణ్ జనమంచి** |
| ప్రచురణ | : | శ్రీసాయిదర్శన్ |
| ప్రథమ ముద్రణ | : | ఆగష్టు, 2013 |
| ప్రతులు | : | 1000 |
| హక్కులు | : | రచయితవి |
| మూల్యము | : | రూ.100 /- |
| ప్రతులకోసం | : | **శ్రీసాయిదర్శన్**<br>దమ్మైగూడ, నాగారం పోస్ట్,<br>హైద్రాబాద్ – 500 083<br>ఫోన్ : 040 – 65640220<br>సెల్ : 93939 30525<br>98667 48099 |
| డి.టి.పి | : | శ్రీసాయిరాం గ్రాఫిక్స్,<br>లలితానగర్, హైద్రాబాద్ |
| కవర్ డిజైన్ | : | సాయి, E.C.I.L. |
| ముద్రణ | : | శ్రీసాయి దర్శన్ ప్రింటర్స్<br>హైద్రాబాద్ |
| ISBN No. | : | ISBN 978-93-5126-330-2 |

## విషయసూచిక


1. నామ్‌దేవ్ - తల్లిదండ్రులు ........................................1
2. నామ్‌దేవ్ - చిన్నతనము........................................2
3. నామ్‌దేవ్ - వివాహ జీవితం........................................6
4. నామ్‌దేవ్ - గురువు దర్శనము........................................7
5. నామ్‌దేవ్ - భక్త చోఖామేళ........................................11
6. నామ్‌దేవ్ - జనాబాయి........................................16
7. నామ్‌దేవ్ - గోరా కుంభార్........................................24
8. నామ్‌దేవ్ - సావితామాలి........................................30
9. నామ్‌దేవ్ - కబీరు - జ్ఞానదేవు........................................35
10. నామ్‌దేవ్ మహారాజ్ మహిమలు........................................39
11. నామ్‌దేవ్ - మహాసమాది........................................44
12. నామ్‌దేవ్ - సమాధి అనంతరం........................................46
13. నామ్‌దేవ్ - అభంగాలు........................................48
14. ఉపయోగపడిన పుస్తకాలు........................................82
15. సమాధి మందిరం చేరుటకు మార్గం........................................83

## 1. నామ్‌దేవ్ తల్లిదండ్రులు

పుణ్యాత్ములైన కొడుకును పొందాలంటే, ముందుగా వారు పుణ్యాత్ములుగా ఉండి ఉండాలి. లేదా ఆ భగవంతుని వరం అయినా పొంది ఉండాలి. అంతేగాక ఆ భగవంతుని సేవలో కూడా వారు తమ జీవితాన్ని గడపాలి. పరమపవిత్రమైన చంద్రభాగానదీ తీరాన ఉన్న గొప్ప ఆధ్యాత్మిక క్షేత్రం పండరీపురం. ఈ పండరీపురంలో దామాశేర్, గుణాబాయి అనే పరమ పాండురంగ భక్తులు ఉండేవారు. వారు పాండరంగని సేవలో జీవనం సాగించేవారు. వారికి సంతానం కలుగలేదు. సంతానం కోసం పరితపించే దంపతులకు సంతానం కంటే వేరే ఏ బాధ ఎక్కువగా ఉండదు. ఒకనాడు ఉదయపు సమయంలో విఠలుడు దామాశేర్‌కు దర్శనమిచ్చి, చంద్రభాగా నదిలో ఒక బాలుడు తేలుతూ ఉంటాడు. అతని పెంచుకొండి, అంటూ తన ఆశీస్సులు అందించి వెళ్ళిపోయాడు విఠలుడు.

స్నానం కోసం దామాశేర్ చంద్రభాగానదికి వెళ్ళిన సమయమున ఒక పడవలో పసిబాలుడు నీటిపై తేలుతూ ఉండటం చూసి నివ్వెరపోయి, విఠలుడు చెప్పిన బాలుడు ఇతనే కాబోలు అనుకొని ఆ పసిబాలుణ్ని తీసుకొని భార్య వద్దకు వెళ్ళెను దామాశేర్.

## 2. నామ్‌దేవ్ చిన్నతనం

దామాశేర్ దంపతులు ఆ బాలునికి 'నామ్‌దేవ్' అని పేరు పెట్టిరి. నామదేవ్‌ను కన్న బిడ్డగానే చూసుకుంటూ మురిసిపోయేవారు ఆ దంపతులు. చిన్నతనం నుంచి కూడా నామ్‌దేవ్‌వారికి పాండురంగడు అంటే ఎనలేని ప్రేమ, పిచ్చి భక్తి.

ఒకసారి దామాశేర్ పని మీద ఊరు వెళుతూ ఆ రోజు పాండురంగనికి ప్రసాదం కొడుకు చేత పంపవలసినదిగా గుణాబాయికి చెప్పెను. గుణాబాయి నామ్‌దేవుల వారిని పిలిచి బిడ్డ, "ఈ యొక్క నైవేద్యం విఠలస్వామికి అర్పించి త్వరగా రమ్ము అని నామ్‌దేవ్‌ల వారిని పాండురంగని కోవెలకు నైవేద్యంతో పంపింది.

ఎంతో చలాకీగా ఉండే నామ్‌దేవ్‌లవారు నైవేద్యం పళ్ళెంతో స్వామి విగ్రహం వద్దకు వెళ్ళి, మనస్ఫూర్తిగా ప్రసాదాన్ని విఠలుని ముందు ఉంచెను. ఎంత సమయం గడుస్తున్నా పళ్ళెంలోని ప్రసాదం స్వామి స్వీకరించటం లేదని నామ్‌దేవులవారు గుర్తించి, చింతకు లోనైనాడు. అమ్మ తొందరగా రమ్మని చెప్పింది, అమ్మ ఒంటరిగా వున్న విషయం జ్ఞప్తికి వచ్చి స్వామితో, "స్వామీ! తొందరగా నువ్వు ప్రసాదం స్వీకరిస్తే, ఇంటికి వెళ్లిపోతానని అంటూ ఆర్తితో స్వామికి మొరపెట్టుకున్నాడు. స్వామి నుంచి ఎలాంటి స్పందన లేదు. ఒకవేళ ఈ ప్రసాదం పళ్ళెంతో తిరిగి వెనక్కి వెళితే నేను నీకు నైవేద్యం సమర్పించలేదని

నా తల్లిదండ్రులు భావిస్తారని, తొందరగా నైవేద్యం స్వీకరిస్తే వెళ్ళిపోతానని మొరపెట్టుకున్నాడు పసివాడైన నామ్‌దేవులవారు. పసి నామ్‌దేవ్‌లవారి ప్రార్థన విఠలుణ్ని కదిలించింది. ఆ పసిబాలుని ఎదుట ప్రత్యక్షమై నైవేద్యాన్ని స్వీకరించి మరుక్షణంలో విగ్రహంలోకి వెళ్ళిపోయాడు పాండరంగనాథుడు. నామ్‌దేవ్‌ల వారికి ఈ జరిగిన సంఘటనంతా మామూలుగా అనిపించింది. ఎందుకంటే తన తండ్రి రోజు విఠలునికి ఇదే విధంగా నైవేద్యం సమర్పిస్తున్నాడన్న భావనతో ఉన్నాడు పసి నామ్‌దేవ్.

ఖాళీ అయిన పళ్ళెంతో ఇంటికి చేరుకున్న నామ్‌దేవ్‌లవారిని తల్లి గుణాబాయి నైవేద్యం గురించి అడుగగా స్వామి వారు స్వీకరించారని సమాధానం చెప్తాడు. ఆ మాటతో తల్లి కలవరపడుతుంది. పసివాడు నిజమే చెబుతున్నాడన్న ఆలోచనలో పడుతుంది. ఏమైనా మౌనంగా ఉండి సాయంకాలం భర్తరాగానే ప్రొద్దున జరిగిన సంఘటనను వివరించింది గుణాబాయి. ఆ మాటలతో నిర్ఘాంతపోతాడు దామాశేఠ్. నిజంగా పాండురంగ స్వామే ఆ ప్రసాదాన్ని ఆరిగించాడా అని ఆశ్చర్యాన్ని ప్రకటిస్తాడు దామాశేఠ్.

మరునాడు మళ్ళీ గుణాబాయి నైవేద్యాన్ని నామ్‌దేవులవారికి ఇచ్చి పాండురంగనికి నిన్నటిలాగే ప్రసాదం సమర్పించమని చెబుతుంది. నామ్‌దేవులవారు ఉత్సాహంగా స్వామి దరి చేరి ప్రసాదాన్ని విఠలునికి సమర్పించి ఖాళీపళ్ళెంతో ఇంటికి బయలుదేరుతాడు. ఈ దృశ్యాన్ని దూరంగా ఉండి దామాశేఠ్ చూస్తాడు. చూస్తూనే మైకంలోకి జారుకుంటాడు. తాను ఏ

స్థితిలో ఉన్నాడో అర్థంగాక అయోమయంలో ఉంటాడు దామాశేర్. ఇన్నాళ్ళు ఎన్నోసార్లు ప్రసాదం సమర్పించిన నాకు ఏ ఒక్కసారి సాక్షాత్కరించని స్వామి నామ్‌దేవులవారికి సాక్షాత్కరించటం మామూలు విషయం కాదు అని నామ్‌దేవులవారు మామూలు బాలుడు కాడని గుర్తిస్తాడు.

నామ్‌దేవులవారిని చూసి ఆ దంపతులు మురిసిపోతారు.

నామ్‌దేవ్‌తో ఆ దంపతులు అదృష్టవంతులము మేము అని ఆ బాలుని దరిచేర్చుకుంటారు. నామ్‌దేవులవారికి అర్థంకాక అలాగే ఉంటాడు. స్వామి ప్రత్యక్ష దర్శనం ఇంత చిన్నతనంలో కలగడం ఎంతో అదృష్టమని వారు భావిస్తారు. అప్పుడు నైవేద్యం విషయం గుర్తుకు వచ్చి మళ్ళీ దేవాలయం వెళతాడు నామ్‌దేవులవారు.

నామ్‌దేవ్ రాకతో విఠలుడు మళ్ళీ ఇంత త్వరగా వచ్చావు. ఏమి జరిగింది అని నామ్‌దేవులవారితో విఠలుడు సంభాషణ మొదలుపెడతాడు. దాంతో నామ్‌దేవులవారు ఓ దేవా! ఇంతకు పూర్వం కేవలం నీకు ప్రసాదం సమర్పించుదామని వచ్చాను. ఇప్పుడు నా కొరకు వచ్చాను. అజ్ఞానాంధకారంలో భగవంతుని చేరుకోవాలని ఎందరో నీ దరికి చేరుతారు. జ్ఞానంతో వారిని మేల్కొపి వారిలో భక్తిని పెంపొందించి ముక్తిమార్గంలో ప్రయాణించేలా వారికి నీ ఆశీస్సులుతో అందిస్తావు. మరి నా విషయం ఏమీ స్వామి ఇంత చిన్న వయస్సులో నాకు నీ దర్శన భాగ్యం కల్గించి నాకు భక్తిమార్గాన్ని చూపావా?

లేక మరేదైనా నా వల్ల నీకు కావాలా? అని వినయంగా ప్రార్థించాడు నామ్‌దేవులవారు. విఠలుడు చిరునవ్వుతో నీలాంటి భక్తుల కోసమే మేము సదా జాగరూకులై ఉంటాము. నీ ద్వారా నా నామం ఈ ప్రపంచానికి అందుతుంది. అందుకు నీవు అర్హుడవు. మన మధ్య బంధం ఈనాటిది కాదు అని సమాధానం చెప్తూ నామ్‌దేవుల దరిచేరుకున్నాడు విఠలుడు.

మనస్సులో అప్పటినుంచి కీర్తనలు వెల్లువ్వలా ప్రవహించడం మొదలైనాయి నామ్‌దేవులవారికి

ఓ దేవా ! ఈ పవిత్ర క్షేత్రంలో పుట్టుక
నీ పాదసేవ తప్ప మరొకటి వద్దింకా
నా మార్గానికి మరో ధ్యాస లేక

అలా నామ్‌దేవులవారు చిన్నతనం నుంచి సంకీర్తనతో విఠలుణ్ని స్తుతిస్తూ సదా ఆయన నామాన్ని గానం చేస్తూ ప్రపంచానికి మరోసారి విఠలుని తన గానంతో గొప్పగా పరిచయం చేసిన భక్తాగ్రగణ్యుడు.

నామ్‌దేవులవారి తపన అంతా తన గానంతో తీర్చుకునేవాడు. నీ చల్లని చూపులేక, నా జీవితాన వెలుగులేదు అంటూ ఎన్నో ఎన్నో హృదయం ద్రవించేలా కీర్తనలు రచించి వాటిని గానం చేస్తూ, భారతదేశంలోని ఎన్నో ప్రాంతాలకు విఠలుని మహిమలను చాటి చెప్పిన మహనీయుడు శ్రీనామదేవులవారు.

## 3. నామ్‌దేవ్ వివాహ జీవితం

నామ్‌దేవ్ ఒంటరిగా నామ కీర్తనలతో జీవితం చివరిదాకా మిగిలిపోకూడదని, వారి తల్లిదండ్రులు తమ బంధువులలో వరుసకు అయ్యే ఒక యోగ్యమైన అమ్మాయిని చూసి వివాహం చెయ్యాలని నిశ్చయించుకున్నారు. సమగ్రంగా విచారించి రాధాభాయి అనే ఒక యువతిని నామదేవులకిచ్చి వివాహం చెయ్యాలని నిశ్చయించుకున్నారు. నామదేవులవారు కూడా వివాహవిషయంలో ఎలాంటి ఇబ్బంది పెట్టలేదు. అంతా పాండురంగని లీల అని వివాహానికి సమ్మతించాడు.

ఒక శుభముహూర్తాన రాధాభాయితో నామ్‌దేవుల వారికి వివాహం అయ్యింది. కొంత కాలం పిమ్మట రాధాభాయి గర్భవతి అయ్యింది.

# 4. నామ్‌దేవ్ గురువు దర్శనం

యాత్రాస్థలాలను దర్శిస్తూ, ప్రజలకు జ్ఞానబోధ చేస్తూ, ప్రజలలో చైతన్యం కల్గిస్తూ, టేర్పో గ్రామాలకు చేరుకున్నారు శ్రీ జ్ఞానేశ్వర్ మహారాజ్ మరియు శ్రీ నామదేవ్ మహారాజ్ . గోరా తన ఇద్దరి భార్యబిడ్డతో వారిని సమీపించి, తమ ఇంటికి రమ్మని ప్రార్థించాడు. గోరా ఇంటికి భక్తసముగ్రంగా వెళ్ళెను జ్ఞాన్‌దేవ్ మరియు నామ్‌దేవ్ మహారాజులు. అందరూ కలిసి సంకీర్తన ఎంతో ఆనందంతో చేసిరి. సంకీర్తన పూర్తికాగానే జ్ఞానేశ్వర్ మహారాజ్ గోరాకుంభార్‌ను పిలిచి, వచ్చిన భక్తులు, అతిథులలో పూర్ణపురుషుడెవరో తెలియజేయవలసిందని కోరెను.

జ్ఞానదేవుల ఆజ్ఞ ప్రకారం గోరా తాను చేయుచున్న కుండలు చేయి కొయ్యదిమ్మెతో భక్తుల శిరస్సులను తాకుతూ ఆధ్యాత్మికంగా వారు ఏ స్థాయిలో ఉన్నారో తెలియజేశాడు.

నామదేవుల వారిని పరీక్షించడానికి రాగా, నామదేవులవారు నిరాకరిస్తూ, పాండురంగని అంతరంగిక భక్తుడైన నన్ను పరీక్షించడం మంచిది కాదు అనెను. జ్ఞానదేవుల కోరిక మేరకు నామదేవుల వారిని గోరా పరీక్షించెను. "ఈ కుండ సగమే కాలింది. ఇంకా సగం పచ్చిగానే ఉందని గోరా చెప్పెను. ఆ మాటలతో నామదేవుల మనస్సు నొచ్చుకుంది. వెంటనే నామదేవులవారు పండరీపురం వెళ్ళి పాండురంగని ప్రార్థించెను. గోరా మాటలతో నా మనస్సు

కలత చెందింది అని తాను పూర్ణజ్ఞానిని కాదని గోరా అనెను. అతని మాటలు అసత్యం అని తెలిపి నా బాధ తీర్చండి" అని విలపించెను.

అంత విఠలుడు నామ్‌దేవ్‌తో, "నామ! నీ ఆధ్యాత్మిక ప్రయాణంలో గురువు లేడు. గురువు లేక ఆధ్యాత్మిక మార్గంలో మోక్షం రాదు. అందువల్ల నువ్వు విశోబాఖేచరుని గురువుగా స్వీకరించు" అని నామదేవుల వారికి విఠలుడు చెప్పెను.

నామ్‌దేవుడు : మీరు నాకు సర్వస్వం. మీరే నాకు గురువు, దైవం కాబట్టి నేను మిమ్మల్ని నా గురుదేవునిగా భావిస్తున్నా.

విఠలుడు : దేవునికి, గురువుకు మధ్య వ్యత్యాసం ఉంది. దేవుడు ఆధ్యాత్మిక మార్గంలో ప్రయాణిస్తున్న భక్తునికి ముక్తిని ప్రసాదించగలడు. గురువు తనకున్న జ్ఞానసంపదను ధారపోసి, దృఢముగా నిశ్చలముగా ఆధ్యాత్మికతలో తన జీవితాన్ని ఎలా ముందుకు తీసుకువెళ్ళాలో తెలిపే మార్గదర్శిగా నీ వెంట ఉంటాడు. గురువు లేకుండా దేవుని ఎదురుగా కలిసే అవకాశం లేదు. దేవుడు వరాలు, కోరికలు తీరుస్తాడు కాని మానవరూపంలో ఉంటూ అటు దైవంతో, ఇటు శిష్యులతో ఏకకాలంలో ఇద్దరితో సంబంధాన్ని సాగిస్తూ శిష్యుని దైవమార్గంలో ముందుకు నడిపిస్తాడు. గురువుకున్న ప్రాధాన్యత భగవంతుని గురువుగా భావించటంలో వ్యత్యాసం ఉంది. కాబట్టి నువ్వు విశోబాఖేచరుణ్ణి గురువుగా స్వీకరించి నీ జ్ఞాన సంపదను మరింత పెంచుకోవాలని నా కోరిక.

నామదేవుడు విఠలుణ్ని మాటలతో గురువు గొప్పతనం తెలుసుకుని, విశోబాఖేచరుణ్ణి గురువుగా స్వీకరించుటకు అంగీకరించెను.

నామదేవుడు విశోబాఖేచరుడు ఎక్కడున్నాడో కనుక్కుని, వారివద్దకు వెళ్ళెను. విశోబాఖేచరుడు శివాలయంలో లింగంపై కాళ్ళు పెట్టి పడుకుని వున్నాడు. ఆ దృశ్యం చూడగానే నామదేవుని మనస్సు కలత చెందింది. శివునిపై కాళ్ళు పెట్టటం మహా ఘోరపాపమని, అలాంటి వ్యక్తిని నేను గురువుగా స్వీకరించాలా? హే పాండురంగా! ఇంత కఠిన శిక్ష! అనుకుని విశోబాఖేచరుని వద్దకు వెళ్ళెను.

హే దేవా! గురువర్యా ! నా పేరు నామదేవ్ ! నేను పండరిపుర నివాసిని. విఠలుణ్ని నామ కీర్తనలతో కాలం గడుపువాణ్ణి. విఠలుడు, జ్ఞానదేవుల ఆజ్ఞ మేరకు నీ దర్శనం కొరకు వచ్చాను. మిమ్మల్ని గురువుగా స్వీకరించటానికి మీ ముందు ఉన్నాను అని నమస్కరించాడు నామ్‌దేవ్.

ఎలాంటి చలనం లేకుండా కాళ్ళు ఊపుతూ, ఉన్నాడు విశోబాఖేచరుడు.

నామ్‌దేవ్ : "ఓ గురుదేవా! ఇలా శివునిపై కాళ్ళు పెట్టుట తప్పు. దయచేసి మీ కాళ్ళను పక్కన పెట్టండి.

విశోబాఖేచరుడు : "అయితే నువ్వే నా కాళ్ళను పక్కకు పెట్టు."

నామ్‌దేవ్ : విఠలుణ్ని నమస్కరించి, గురువుగారి కాళ్ళను పక్కన పెట్టగా, అక్కడ మరొక లింగం ప్రత్యక్షమైంది. అలా ఎక్కడ పాదాలను పెడితే, వాటి

క్రింద ఒక్కో లింగం ప్రత్యక్షమవ్వసాగింది. ఈ దృశ్యాన్ని చూచిన నామ్‌దేవ్ నిశ్చేష్టుడై నిలబడ్డాడు.

విశోబాఖేచరుడు : భగవంతుడు దేవాలయానికి పరిమితం కాదు, అంతటా తానై ఉన్నవాడే భగవంతుడు. ఆయన లేని తావు లేదు. ఈ జ్ఞానము గుర్తించిన నాడే నువ్వు పరిపూర్ణుడుగా, పూర్ణజ్ఞానాన్ని సంపాదించనవాడవవుతావు. ఇకపై నీ ఆదర్శ జీవితాన్ని నా నీడలో గడుపు అని తన శిష్యుడిగా నామ్‌దేవ్‌ను అంగీకరించెను.



**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Sri+Namdev+Maharaj+Jeevita+Charitra**

* * *